# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


- 21న నల్లజెండాలతో నిరసనకు రైతుల పిలుపు
- కుష్వాహా కొత్త పార్టీ.. రాష్ట్రీయ లోక్‌మంచ్
- చండీగఢ్ బీజేపీ మేయర్ సోన్కర్ రాజీనామా
- సుప్రియా సూలేపై అజిత్‌పవార్ భార్య పోటీ!
- రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి అదృశ్యం

..లోపలి పేజీల్లో

## జడ్డూ జాదూ

రాజ్‌కోట్‌లో జడేజా మాయాజాలం, మూడో టెస్టులో భారత్ రికార్డు విజయం, యశస్వీ జైస్వాల్ ద్విశతకం

› 12


సోమవారం MONDAY 19.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 255 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

సోమవారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 6-19. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 8-50 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: మృగశిర ఉదయం 10-33 వరకు, తదుపరి ఆరుద్ర. వర్జ్యం: రాత్రి 7-33 నుంచి రాత్రి 9-15 వరకు. రాహుకాలం: ఉదయం 8-08 నుంచి ఉదయం 9-36 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: రాత్రి 1-31 నుంచి రాత్రి 3-13 వరకు. శతభిష కార్తె.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


### ● మహబూబ్‌నగర్‌లో మళ్లీ ప్లాస్టిక్ బిందెలు

పదేండ్లుగా తెలంగాణలో కనిపించకుండా పోయిన ప్లాస్టిక్ బిందెలు ఇప్పుడు మళ్లీ గ్రామాల్లో ప్రత్యక్షమవుతున్నయి. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని పలు వార్డులకు మూడ్రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో స్థానికులు ఓ బోరువద్ద తాగునీటి కోసం బిందెలతో అవస్థలు పడుతున్నరు.

### ● మంత్రిగారి సభలో కరెంటు 'కోతలు'

కరెంటు కోతల్లేవని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు చేసినా.. క్షేత్రస్థాయిలో పవర్ కట్ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ఓ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరవగా.. 20 నిమిషాలపాటు కరెంటు పోయింది. చివరకు విద్యుత్తు అధికారులకు మంత్రే ఫోన్ చేయాల్సి వచ్చింది.

# మేడిగడ్డపై మరో కుట్ర!

## కుంగిన పిల్లర్ల వైపు వరద మళ్లింపు

ఎగువన అన్నారం బరాజ్, ప్రాణహిత నుంచి వస్తున్న వరద నీరు మేడిగడ్డ వద్ద కుంగిన పియర్స్ వైపు వెళ్తున్న దృశ్యం

**అన్నారం బరాజ్ గేట్లు ఎత్తడంతో భారీ వరద**

**మరోవైపు ప్రాణహిత నుంచీ భారీగా ఇన్‌ఫ్లో**

**మొత్తం 19,430 క్యూసెక్కులు లక్ష్మీబరాజ్‌కు**

**దెబ్బ తిన్న పియర్స్ చుట్టూ చేరుతున్న నీరు**

**మేడిగడ్డ వద్ద కానరాని అధికారుల అప్రమత్తత**

**ప్రాజెక్టు ఏడోబ్లాక్ వద్ద నీటి మళ్లింపు గాలికి..**

**మొత్తం 7 యంత్రాల్లో ఒక్కదానితోనే పంపింగ్**

**మిగిలిన 6 మోటర్లను ఒడ్డునే ఉంచేసిన వైనం**

**కావాలనే బరాజ్‌ను వరదకు వదిలేస్తున్నరా?**

**యంత్రాంగం నిర్లక్ష్యంపై అనుమానాలెన్నో..!**

మహదేవపూర్, ఫిబ్రవరి 18: కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌ను వరద ప్రవాహంలో కొట్టుకుపోయేలాచేసి, దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రించే కుట్రలు తీవ్రతరమయ్యాయి. బరాజ్‌కు రిపేర్లు చేయకుండా తాత్సారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తాజాగా మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు అన్నారం బరాజ్ నుంచి భారీగా నీటిని వదిలింది. శనివారం 10 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేసింది. అన్నారం బరాజ్ నుంచి వస్తున్న వరద నీరు, ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత నది ద్వారా కలిసి మొత్తం 19,430 వేల క్యూసెక్కుల వరద మేడిగడ్డ బరాజ్‌వైపు వస్తున్నది. దీంతో మేడిగడ్డ బరాజ్‌లోని మొత్తం 85 గేట్లకుగాను ప్రస్తుతం 59 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నారు.

**కుంగిన పియర్స్ వైపు వరద నీరు**

గతంలో బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో ఉన్న పియర్లవైపు ఉన్న నీటిని అధికారులు వాటర్ డైవర్ట్ చేశారు. కుంగిన పియర్స్‌కు మరమ్మతు పనుల ›2వ పేజీలో

## గత ప్రభుత్వాల నిర్ణయాలను కొనసాగిస్తం

**హైదరాబాద్ అభివృద్ధిపై కేసీఆర్, వైఎస్, బాబు ఏనాడూ రాజీపడలేదు**

**వారి అనుభవాలతో ముందుకెళ్తం**

**ప్రపంచంతో హైదరాబాద్ పోటీ**

**పెట్టుబడులకు అనువైన ప్రాంతం**

**రాష్ట్ర అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్**

**ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తం**

**అగ్నిమాపకశాఖ కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్**

› 5

### పాత్రధారి సీతక్క పీఏ..

# సూత్రధారి ఎవరు?

- ఇసుక దందాలో లోతైన వ్యవహారాలు
- మంత్రి సీతక్క పీఏ సుజిత్‌రెడ్డి కీలకపాత్ర
- రోజువారీగా టార్గెట్లు పెట్టి మరీ వసూళ్లు
- సుజిత్‌రెడ్డిపై వేటుతో కదులుతున్న డొంక
- రీచ్‌ల మూసివేత తర్వాత జోరుగా దందా
- మంత్రి ప్రతి అడుగు అతని కనుసన్నల్లోనే..
- సీఎం సైతం పేరుపెట్టి పిలిచేంత పరిచయం

వరంగల్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఇసుక మరోసారి దందాకు కేంద్రమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇసుక విషయంలో అనుసరిస్తున్న విధానాలు కొందరికి కాసులు కురిపిస్తున్నాయి. ఇసుకతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం అధికార పార్టీలోని కొందరు ముఖ్యులకు చేరుతున్నది. ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రీచ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం మూసి వేసింది. గడువు పొడిగింపు, కొత్త పాలసీ అనే కారణాలను చెప్పి అధికారికంగా ఇసుక విక్రయాలను నిలిపివేసింది. ఇదే అదనుగా అధికార పార్టీలోని కీలక ప్రజాప్రతినిధులు ఇసుకను ఆదాయ వనరుగా ›5వ పేజీలో

## సీఎం వ్యాఖ్యలు అబద్ధం, అర్థరహితం

**'మేడిగడ్డ'ను ఒప్పుకోలేదనడం అసత్యం**

**అందుబాటులో లేకపోవడం వల్లే అప్పుడు నేను సంతకం చేయలేదు: శ్యాంప్రసాద్‌రెడ్డి**

**'కాళేశ్వరం-తెలంగాణ జీవధార' పేరిట పుస్తకాన్ని ప్రచురించిన విశ్రాంత ఇంజినీర్లు**

**సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపాటు**

› 2

## బీఆర్ఎస్‌పై కక్షతో రైతును బలిపెట్టొద్దు

**మేడిగడ్డ మూడు పిల్లర్లను భూతద్దంలో చూపి తొమ్మిదేండ్ల పాలనను బదనాం చేస్తరా?**

**కాంగ్రెస్ నేతలను అంటే బీజేపీకి రోషమెందుకు?**

**చేతనైతే కొడంగల్‌కు కొత్త మెడికల్ కాలేజీ తెండి!**

**ఉచిత బస్సు తప్ప మీ పాలనలో ఒరిగిందేంది?**

**రైతు భరోసా ఇంకెప్పుడు?.. నిరంజన్‌రెడ్డి ఆగ్రహం**

## 'ఆమె' సేవలు అమూల్యం

గృహిణి సేవలను డబ్బు కోణంలో చూడరాదు

సంపాదించే వ్యక్తి కన్నా ఆమె ఏం తక్కువ కాదు

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు › 8

## 'కమల్' బాటలో మనీశ్ తివారీ

కాంగ్రెస్‌కు మరో షాక్!

పార్టీని వీడుతున్న నేతలు › 8

# సడలింపు కొందరికే!

**వయోపరిమితి పెంపులో పరిమితులెన్నో**

**గ్రూప్-1లో యూనిఫాం పోస్టులకు లేదు**

**'డీఎస్సీ'కీ వర్తించని రెండేండ్ల పొడిగింపు**

**గత దరఖాస్తుదారులకు అవకాశం లేనట్టే**

**గరిష్ఠ వయోపరిమితి సడలింపు అందరికీ వర్తింపజేయాలని ఉద్యోగార్థుల డిమాండ్**

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులకు రేవంత్ సర్కారు అన్యాయం చేసింది. గరిష్ఠ వయోపరిమితిని రెండేండ్లకు పెంచినా అది కొందరికే పరిమితం చేసింది. డీఎస్సీ వంటి యూనిఫాం పోస్టులకు సడలింపు లేకపోవడంతో గతంలో గ్రూప్-1కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ పోస్టులకు దూరం కానున్నారు. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022 ఏప్రిల్ 26న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏండ్లుగా నోటిఫికేషన్లు లేకపోవడంతో అభ్యర్థుల వినతులను దృష్టిలో పెట్టుకొని యూనిఫామేతర పోస్టుల గరిష్ఠ వయసును గత కేసీఆర్ సర్కారు 44 ఏండ్లకు పెంచింది. ఇదివరకు 34 ఏండ్లు ఉండగా, ఏకంగా 10 ఏండ్లు సడలించింది. యూనిఫాం పోస్టులకూ మూడేండ్ల వయోపరిమితి సడలింపు ఇచ్చింది. ఫలితంగా గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. వివిధ ›5వ పేజీలో

## గుండెపోటుతో కుప్పకూలిన ఆటోడ్రైవర్

గిరాకీ లేక ఉపాధి కోల్పోవడంతో మనోవేదన

ఛాతినొప్పితో పూదరి రమేశ్ హఠాన్మరణం

కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌లో విషాద ఘటన

ప్రభుత్వానిదే బాధ్యత: ఆటో యూనియన్ › 5

## మరో గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

ఇంట్లో ఉరేసుకున్న సెకండ్ ఇంటర్ బాలిక

వారంలో ఒకే బడికి చెందిన ఇద్దరు మృతి

భయాందోళనలో విద్యార్థులు, పేరెంట్స్ › 6

## రూ.1600 కోట్లకు స్కెచ్!

నష్టానికి ధాన్యం విక్రయించే యత్నం.. టెండర్లలో భారీ అవకతవకలు?

తక్కువ ధరకే వ్యాపారుల బిడ్.. అధికారుల తీరుపైనా అనుమానాలు

గత టెండర్లు తెరవకుండానే రద్దు చేయడంపై సందేహాలు › 6